

# త్వరలో అమలులోకి భూ భారతి చట్టం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గత ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిందని రెవెన్యూ,హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను రాష్ట్ర ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసనిచ్చారు. వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకొస్తామని ఆయన ప్రకటించారు. భూభారతి చట్టానికి సంబంధించి విధి విధానాల రూపకల్పన విషయంలో హైదరాబాద్ లోని ఎంసిహెచ్‌ఆర్‌డిలో కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో రెండవ రోజు బుధవారం జరిగిన వర్క్ షాప్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్షుణ్ణంగా , సమగ్రంగా పరిశీలించి చిన్న చిన్న పొరపాట్లకు తావులేకుండా భూభారతి ముసాయిదా విధివిధానాలను రూపొందించాలని పునరుద్ఘాటించారు. భూమి మనిషి జీవనాధారమని, భూమి కేవలం ఆస్తి మాత్రమే కాదని, రైతుల ఉపాధి, జీవితానికే పునాది లాంటిదని చెప్పారు. తెలంగాణలో భూమికి సంబంధించి అనేక సమస్యలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వ నిర్వాకం వల్ల వాటికి సరైన పరిష్కారం దొరకలేదని ఆరోపించారు. గతంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ కారణంగా సమస్యలు మరింత తీవ్రమయ్యాయని, రైతులు తమ భూములను కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. రెవెన్యూ సేవలకు సామాన్యులు దూరమయ్యారని ఆరోపించారు. ఇటువంటి పరిష్కారంగా, తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టం రైతుల భూములకు భద్రత కల్పించడంతో పాటు, భూ రికార్డులను కచ్చితంగా పరిరక్షించడానికి రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సామాన్యులకు రెవెన్యూ సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ఆస్తులు, భూములను పరిరక్షించడం ప్రధాన బాధ్యతగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రైతుకు భూమికి సంబంధించి ఏ కష్టమొచ్చినా రెవిన్యూ కార్యాలయాలలో పరిష్కారం లభించేలా విధి విధానాలను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, భూ చట్టాల నిపుణుడు సునీల్, సిసిఎల్‌ఎ పిడి, సిఎంఆర్ వో మకరంద్. సిసిఎల్‌ఎ సహాయ కార్యదర్శి లచ్చిరెడ్డి, పలు జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ డివిజన్‌లోని

# రైల్వే స్టేషన్‌లు తనిఖీ

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సిఆర్) హైదరాబాద్ డివిజన్ పరిధిలోని పలు స్టేషన్ లను ఎస్‌సిఆర్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, కేంద్ర కార్యాలయం, డివిజన్‌కు చెందిన ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ముత్ఖేడ్ నుండి మెడ్చల్ వరకు జరిగిన ఈ తనిఖీలో రైలు పట్టాల భద్రత, సాంకేతిక వ్యవస్థ, కొత్తగా అమర్చిన విద్యుదీకరణ వ్యవస్థలు, ప్రయాణికుల సౌకర్యాలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను జనరల్ మేనేజర్ సమీక్షించారు. తనిఖీ సందర్భంగా, రైలు మార్గాల అభివృద్ధి సంబంధిత అంశాలపై పలు ప్రజాప్రతినిధులు జనరల్ మేనేజర్‌కు వినతిపత్రాలను అందించారు. నిజామాబాద్, కామారెడ్డి, మనోహరాబాద్, మెడ్చల్, ఉమ్రి రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికుల సౌకర్యాలను జనరల్ మేనేజర్ సమీక్షించారు. స్టేషన్‌లకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అలాగే, రైల్వే ట్రాక్‌ల నిర్వహణ, భద్రతా పరికరాల స్థితిగతులను పరిశీలించారు. ట్రాక్ నిర్వహణ కార్మికులతో మాట్లాడి వారి పనిపరిస్థితులు, భద్రతా చర్యల గురించి వివరాలు తెలుసుకున్నారు. బాసర రైల్వే స్టేషన్‌ను జనరల్ మేనేజర్ పరిశీలించి స్టేషన్ మాస్టర్ కార్యాలయం, ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మిషన్ వినియోగం, వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్, స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ.11.33 కోట్ల వ్యయంతో చేపట్టిన స్టేషన్ పునర్ నిర్మాణ పనులను సమీక్షించి, పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, గోదావరి రైల్వే వంతెనను పరిశీలించి, నిర్వహణ, భద్రతా చర్యలను సమీక్షించారు.







జనాభా ప్రకారం బిసి మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని

# ఢిల్లీలో మార్చి 18న సదస్సు

### మహిళా బిల్లులో బిసి మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళా బిల్లుకు సార్థకత లేదు : ఆర్.కృష్ణయ్య

**ప్రజాపక్షం / హైదరాబాద్:** పార్లమెంట్‌లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసి మహిళలకు జనాభా ప్రకారం సబ్ కోటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మార్చి 18న ఢిల్లీలో సదస్సును నిర్వహించనున్నట్లు తెలంగాణ బిసి మహిళా సంఘం ప్రకటించింది. తెలంగాణ బిసి మహిళా సంఘం కన్వీనర్ జయంతి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో జరిగిన బిసి మహిళల సమావేశంలో రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించినప్పుడే బిసి మహిళలకు రాజ్యాధికారం దక్కుతుందన్నారు. మహిళా బిల్లులో బిసి మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళా బిల్లుకు సార్థకత లేదన్నారు. ఇప్పటికే మహిళా బిల్లు రాజ్యసభలో లోక్‌సభలో కూడా ఆమోదం పొందిందని, మహిళా బిల్లు గురించి గొంతులు చించుకుని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బిసి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడడంలేదని, బిసిలంటే చిన్న చూపా అని కృష్ణయ్య ప్రశ్నించారు. బిసి సబ్ కోటా గురించి అసెంబ్లీలో మొక్కుబడిగా తీర్మాణం చేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా అని ఆయన నిలదీశారు. జనాభాలో సగం ఉన్న బిసి మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడటం తగదన్నారు. మహిళ రిజర్వేషన్ల బిల్లులో రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్య, ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్లను ప్రవేశపెట్టాలని కృష్ణయ్య కోరారు. రాజకీయ రిజర్వేషన్లను పెడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులవుతారని, కానీ ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెడితే కేంద్ర ప్రభుత్వంలోని 54 లక్షల ఉద్యోగాలలో, 27 లక్షల ఉద్యోగాలు, 29 రాష్ట్రాలలో కలిపి ఒక 1.80 కోట్ల ఉద్యోగాలలో 90 లక్షల ఉద్యోగాలు మహిళలకు దక్కుతాయని వివరించారు.

# పాస్‌పోర్ట్ కోసం వచ్చి... బిఆర్‌ఎస్ మీటింగ్ పెట్టిన కెసిఆర్

### మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పాస్‌పోర్ట్ నిమ్మితం ఎలాగూ ఫామ్‌హౌజ్ నుంచి బయటికి వచ్చిన కెసిఆర్, పనిలో పనిగా బిఆర్‌ఎస్ సమావేశాన్ని నిర్వహించారని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. మళ్లీ అధికారంలోనికి రాబోమనే విషయం దరిదాపుల్లో కనిపించక పోవడంతోనే కెసిఆర్‌లో అసహనం వ్యక్తమవుతోందన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో బుధవారం తనను కలిసిన కొందరు జర్నలిస్టులతో ఇష్టగోష్టిగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు పదేళ్లు అధికారం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ కార్యకర్తలు వాస్తవాలు మాట్లాడుతుంటె, కెసిఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా పాత పథకాలను ఏ ఒక్కటి తాము రద్దు చేయలేదని, పైగా తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇంకా సహకరిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కెసిఆర్ కలిసి రావాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తమిళనాడు తరహాలో అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వంతో కలసి రావాలన్నారు. బిసి రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీకి వెళ్తామని, ప్రతిపక్ష పార్టీ గా బిఆర్‌ఎస్ కూడా కలిసి రావాల్సిందేనని పొన్నం అన్నారు. ప్రతిపక్ష నాయకునిగా ఎవరైనా ఏడాదిగా ఫామ్ హౌస్ లో ఉంటారా అని ప్రశ్నించారు. ఆర్‌టిసి ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, 50 వేల ఉద్యోగాల నియామకం, రైతు భరోసా, రుణ మాఫీ తదితర పథకాల అమలు కెసిఆర్ కు కనిపించడం లేదా అని అన్నారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు నిలిపివేత

### పంజాగుట్ట పోలీసులకు హైకోర్టు ఆదేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపా రి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు పెట్టిన ఎఫ్‌ఐఆర్‌పై దర్యాప్తును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఆదేశాలిచ్చింది. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ నేత టి.హరీష్‌రావు, రిటైర్డు పోలీస్ ఆఫీసర్ రాధాకిషన్‌రావులను అరెస్ట్ చేయరాదన్న గత ఉత్తర్వులను పొడిగించింది. తన ఫోన్ ను ట్యాప్‌చేయించారని చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసును కొట్టేయాలని వారిద్దరూ వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లపై జస్టి స్ కె.లక్ష్మ ణ్ బుధవారం విచారించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదిస్తూ, సుప్రీం కోర్టు సీనియర్ అడ్వొకేట్ సిద్ధార్థలూథ్రా వాదించేందుకు వస్తారని, విచారణను వాయిదా వేయాలని కోరారు. దీనిపై హరీష్ లాయర్ అభ్యంతరం తెలిపారు. పీపీ 3 సార్లు వాయిదా తీసుకున్నారని, పోలీసులు మరో పక్క నిందితులను అరెస్టు చేసి వాళ్లతో తమకు అనుకూలంగా వాంగ్మూలాలను నమోదు చేస్తున్నారని చెప్పారు. భయపెట్టి, బెదరించి స్టేట్‌మెంట్‌లను రికార్డు చేస్తున్నారని చెప్పారు. దర్యాప్తుపై స్టే ఇవ్వాలని కోరారు. ఇందుకు పీపీ వ్యతిరేకించారు. దీనిపై కల్పించుకున్న హైకోర్టు, వాయిదాలు కోరుతూ పోలీసులు దర్యాప్తు పేరుతో అరెస్టు చేయడాన్ని తప్పుపట్టింది. కేసు దర్యాప్తుపై స్టే విధిస్తూ విచారణను వచ్చే నెల 3కి వాయిదా వేసింది.

# బార్ కౌన్సిల్ ఎన్నికపై వివరాలివ్వండి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ పాలక వర్గానికి ఎన్నికలు నిర్వహించే షెడ్యూల్‌ను ఈ నెల 25వ తేదీన జరిగే విచారణలో చెప్పాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను హైకోర్టు ఆదేశించింది. గతంలో ఆదేశించినప్పటికీ ఎన్నికల షెడ్యూల్ వివరాలు ఇవ్వకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించింది. విచారణను 25కు వాయిదా వేశారు.

# అదానీల లంచాల స్కీమ్...

### దర్యాప్తులో యుఎస్ 'ఎస్ఇసి'కి ప్రధాని మోదీ సహకరిస్తారా? అదానీ వ్యక్తిగత విషయమని వ్యాఖ్యానించిన మోదీపై కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరామ్ రమేష్ విమర్శలదాడి



**న్యూఢిల్లీ :** మోదీ, అదానీ మధ్య సంబంధాన్ని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని బుధవారం విమర్శల దాడికి దిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అదానీ అంశం వ్యక్తిగత విషయమని ఇప్పటికే ప్రకటించారు. అయితే ఇప్పటికే ఆ వ్యాపార గ్రూప్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న దర్యాప్తుకు యుఎస్ సెక్యూరిటీస్, ఎక్స్ఛేంజెస్ కమిషన్ (ఎస్ఇసి) అభ్యర్థనకు మోదీ కట్టుబడి ఉంటారా అని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది. యుఎస్ సెక్యూరిటీస్, ఎక్స్ఛేంజెస్ కమిషన్ న్యూయార్క్‌లోని ఫెడరల్ జడ్జికి గౌతమ్ అదానీ, సాగర్ అదానీపై ఆరోపించబడిన లంచం స్కీమ్‌లో తన ఫిర్యాదును అందజేయడానికి ప్రయ త్నాలు కొనసాగుతున్నాయని, ఈ విషయంలో భారత అధికారుల సహాయం కోరడం సహా ఉన్నదని వివరించిన నేపథ్యంలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడికి పదునుపెట్టింది. కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి ఇన్‌చార్జి కమ్యునికేషన్స్ జైరామ్ రమేష్ మాట్లాడుతూ ఎస్ఇసి న్యూయార్క్ జిల్లా కోర్టు జడ్జికి మాత్రమే సమాచారం అందజేసి గౌతమ్ అదానీ, కొంతమంది ఆయన కొలీగ్స్ యుఎస్ చట్టాలను అతిక్రమించడంపై పలు ఫిర్యాదులకు సంబంధించి భారతదేశంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం సహాయాన్ని కోరినట్లు చెప్పారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఈ అంశం అదానీ వ్యక్తిగత విషయమని ఇప్పటికే చెప్పారని, అయితే ఈ విషయంలో ఎస్ఇసి అభ్యర్థనను మోదీ ఆమోదిస్తారాఅని తన 'ఎక్స్' పోస్ట్ ద్వారా జైరామ్ రమేష్ ప్రశ్నించారు. అదానీ చర్చలకు సంబంధించిన అంశం కాదా అన్న ప్రశ్నకు గత వారం వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ 'భారతదేశం ప్రజాస్వామ్య దేశం. మా సంస్కృతి వసుదైక కుటుంబం. యావత్ ప్రపంచాన్ని మేం ఒకే కుటుంబంగా పరిగణిస్తాం. ప్రతీ భారతీయుడు కూడా ఇది నాది అనే ఆలోచిస్తాడు' అని చెప్పారు. 'రెండు దేశాలకు చెందిన ఇద్దరు అగ్ర నేతలు ఎప్పుడూ అలాంటి వ్యక్తిగత అంశాలు మాట్లాడరు' అని ఆయన చెప్పారు. మంగళవారం నాడు ఎస్ఇసి తన స్టేటస్ అప్‌డేట్‌ను యునైటెడ్ స్టేట్స్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి నికోలస్ గరోఫీస్‌కు అందజేస్తూ గౌతమ్ అదానీ, సాగర్ అదానీపై తన ఫిర్యాదులను పంపించే ప్రయత్నాల్లో ఉన్నామని చెప్పిన విషయాన్ని జైరామ్ రమేష్ ప్రత్యేకంగా నొక్కిచెప్పారు.

# ఉక్రేన్‌కు శాంతి దళాలపై యూరప్ నాయకుల మధ్య అభిప్రాయభేదం



**లండన్ :** ఉక్రేన్‌కు శాంతి దళాలను పంపించే విషయంపై యూరోపియన్ యూనియన్ నాయకులమధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి. వారంతా తలో అభిప్రాయం వ్యక్తం చేశారు. యూరోపియన్ యూనియన్ నాయకులు సోమవారంనాడు పారిస్‌లో అత్యవసరంగా సమావేశం జరిపారు. ఉక్రేన్‌కు భద్రతాహామీ, ఉక్రేన్–రష్యా యుద్ధాంశం చుట్టూ సంప్రదింపులు జరిపిన తర్వాత, శాంతి దళాలను (యుద్ధానంతరం)ఉక్రేన్‌కు పంపాలా? వద్దా? అనే విషయంలో వారంతా ఏకాభిప్రాయానికి రావడంలో విఫలమయ్యారు. యుద్ధం మధ్యలో ఉన్న ఈ సమయంలో శాంతి దళాలను పంపించాలన్న అంశాన్ని చర్చించడం పూర్తిగా అనౌచిత్యమని జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ షల్జ్ అన్నారు. ఈ చర్చపై తనకు కొంత ఆగ్రహం కూడా కలిగిందని సమావేశానంతరం ఆయన అన్నారు. అసలు తమదేశం ఉక్రేన్‌కు శాంతిదళాలను పంపనే పంపదని పోలెండ్ ప్రధానమంత్రి డోనాల్డ్ టస్క్ తేల్చి చెప్పారు. యుద్ధ పరిష్కారంపై చర్చలకు ఉక్రేన్‌ను, యూరోపియన్ యూనియన్‌కు దూరంగాపెట్టి అమెరికా–రష్యాలు రియాద్‌లో సమావేశానికి (ఫిబ్రవరి 18) సన్నద్ధం కావడాన్ని యూరోపియన్ యూనియన్ వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో అత్యవసర సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆతిథ్యం ఇచ్చారు. బ్రిటన్, డెన్మార్క్, జర్మనీ, ఇటలీ, పోలెండ్, స్పెయిన్, నెదర్లాండ్స్ సహా నాటో, యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

''ఉక్రేన్‌లో దీర్ఘకాలిక శాంతిని, చెక్కుచెదరని బలమైన శాంతిని మేం కోరుకుంటున్నాం, దీనిని సాధించడానికి రష్యా దేశం అనివార్యంగా దురాక్రమణకు స్వస్తి చెప్పాలి, దీంతో పాటు ఉక్రేన్‌కు విశ్వసనీయమైన, బలమైన భద్రతాహామీని కూడా రష్యా ఇవ్వాలి'' అని మేక్రాన్ అన్నారు. శాంతిని సాధించాలంటే రష్యా దురాక్రమణకు తెరపడాలన్నారు. ఉక్రేన్‌కు భద్రతాహామీ ఇవ్వాలన్న విషయాన్ని చర్చించడానికి ఇది సరైన సమయం కాదన్నారు. యూరోపియన్ యూనియన్ దేశాలు యూరప్ భద్రతకోసం, రక్షణ అవసరాల నిమిత్తం భవిష్యత్తులో పెట్టుబడులు పెట్టాలని మేక్రాన్ పిలుపు ఇచ్చారు. ఈనెల 23న స్వదేశంలో ఎన్నికలకు వెళుతున్న జర్మన్ ఛాన్సలర్ షల్జ్ ఎక్స్ వేదికగా ఒక పోస్టింగ్ పెడుతూ, నాటో మద్దతుతో యూరోపియన్ దేశాలన్నీ రాబోయే అపాయాన్ని ఎదుర్కోవాలనీ,సమైక్యంగా స్పందించాలనీ అన్నారు. యూరోపియన్ యూనియన్‌కు, అమెరికాకు మధ్య భద్రత, బాధ్యతల విషయంలో అనివార్యంగా ఎలాంటి విభేదం ఉండకూడదన్నారు. యూరప్‌దేశాలకు, అమెరికాకు మధ్య సంబంధాలు సరికొత్త దశకు చేరుకున్నాయని డోనాల్డ్ టస్క్ అన్నారు. అమెరికా ప్రస్తుతం ట్రంప్ సారథ్యంలో ఉన్న నేపథ్యంలో రక్షణరంగంపై యూరప్ దేశాలు భారీగా ఖర్చుచేయడం సమర్థనీయమేనన్నారు. రక్షణరంగంలో ఖర్చు విషయంలో యూరప్‌లో పోలెండ్ దేశమే అగ్రస్థానంలో ఉందని, తమ దేశం గత ఏడాది స్థూలజాతీయోత్పత్తిలో నాలుగూశాతం రక్షణకు ఖర్చు చేసిందనీ, ఈ ఏడాది 4.7 శాతం ఖర్చుకు ప్రణాళిక చేసిందనీ, నాటో మార్గదర్శకాలకంటే చాలా ఎక్కువగా రెండూ శాతం అధిక కేటాయింపులు చేశామనీ చెప్పారు.

ఈ పారిస్ సమావేశానికి ముందుగా బ్రిటన్ ప్రధానమంత్రి ఖైర్ స్టార్‌మర్ మాట్లాడుతూ, ఉక్రేన్‌లో శాంతిదళాలను మోహరించేందుకు తమదేశం సిద్ధంగా ఉందన్నారు. సమావేశానంతరం మాత్రం ఉక్రేన్‌కు బ్రిటన్ సేనలను ఇతరులతోపాటు పంపించే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. అదీ శాంతి ఒప్పందం కుదిరితేనే పంపుతామన్నారు. కానీ ఉక్రేన్‌పై మరోసారి రష్యా దాడి చేయకుండా కట్టడి చేయాలంటే అమెరికా భద్రతాహామీ ఇవ్వడం ఒక్కటే మార్గమన్నారు. అదేవిధంగా రక్షణ వ్యయానికి సంబంధించిన భారాన్ని అమెరికాతో కలిసి పంచుకోవడానికి యూరోపియన్ యూనియన్ ఎంతో చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఒకసారి ఉక్రేన్‌లో యుద్ధ విరమణ జరిగితే ఆ దేశానికి శాంతి దళాలను పంపించడం పూర్తిగా సాధ్యమేనని స్పెయిన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టేర్‌సన్ అన్నారు. డచ్ ప్రధానమంత్రి డిక్ స్కూల్ఫ్ మాట్లాడుతూ ఉక్రేన్‌లో శాంతి సాధనకు ఏం చేయగలమో యూరోపియన్ యూనియన్ నిర్ణయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ఈ చర్చల్లో వారి పాత్రకూడా ఉండాలన్నారు. చర్చల్లో యూరోపియన్ యూనియన్‌కు భాగస్వామ్యం లేకుండా ఊరికే శాంతికి సహాయం చేయడంలో అర్థంలేదన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ఎదురుదెబ్బ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భూవివాదంపై చేవెళ్ల, మోకిలా పోలీసు స్టేషన్‌ల్లోని కేసుల్ని కొట్టేయాలంటూ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు బుధవారం కొట్టేసింది. ఈ మేరకు జస్టిస్ కె.లక్ష్మ ణ్ తీర్పు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లిలో 20 ఎకరాల భూమిని ఆక్రమించి, అక్కడ ఉన్న తన ఫంక్షన్ హాలును కూల్చివేశారని, బెదిరించారని సామా దామోదర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసును కొట్టేయాలన్న జీవన్‌రెడ్డి వినతిని హైకోర్టు తోసిపుచ్చింది.

# నాగంపై కేసు కొట్టివేత

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గత అసెంబ్లీ ఎన్నికలప్పుడు రూల్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారనే కేసులో మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డికి ఉపశమనం లభించింది. ఆయనపై నమోదైన కేసును హైకోర్టు బుధవారం కొట్టివేసింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారనే క్రిమినల్ కేసును న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మ ణ్ కొట్టివేశారు.

# వరంగల్ కమిషనరేట్ ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎదుట ఓ మ హిళ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన ఓ మహిళపై భూ తగాదా విషయంలో కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచారని ఆరోపించింది. ఈ మేరకు ఫిబ్రవరి 12న సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పట్టించుకోవట్లేదని ఆత్మహత్యాయత్నం చేసింది. కాగా ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వివరాలు వెల్లడించాల్సి ఉంది

# హాస్టళ్లలో కలెక్టర్ 'రాత్రి బస'



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్‌తో సహా అదనపు కలెక్టర్లు, పలు శాఖల అధికారులు జిల్లా వ్యాప్తంగా పలు హాస్టళ్లలో బుధవారం రాత్రి బస చేశారు. హాస్టల్ సమస్యలు తెలుసుకోవడంతో పాటు పదవతరగతి పరీక్షల నేపథ్యంలో వారిని చైతన్యం చేయడం, హాస్టళ్లలో సమస్యలు తెలుసుకోవడం కోసం ఈ బస జరిగింది. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ స్టేషన్‌ఘనపూర్ పరిధిలోని కరుణాపురం వద్ద గల మహాత్మా జ్యోతిరావు పూలే హాస్టల్‌లో బస చేశారు. అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జనగామ మండలంలోని శామీర్‌పేట గ్రామంలో గల టిజిఎంఆర్ఇఐఎస్ బాలుర హాస్టల్‌లో బస చేశారు. అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పాలకుర్తిలో ఎస్‌సి బాలుర హాస్టల్‌లో బస చేశారు. స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుహాసిని జనగామలోని ఎస్‌సి బాలికల వసతి గృహంలో బస చేశారు. జనగామ ఆర్‌డిఓ గోపిరాం జనగామ మండలం చంపక్‌హిల్స్‌లో గల గిరిజన సంక్షేమ వసతి గృహంలో బస చేశారు. స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓ వెంకన్న పల్లగుట్ట క్రాస్ రోడ్డులోని టిజిఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ జూనియర్ కళాశాల హాస్టల్‌లో బస చేశారు. ఒకే రోజు జిల్లాల్లోని అన్ని హాస్టల్స్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, పలు శాఖల అధికారులు రాత్రి బస చేయడం చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులు కష్టపడి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాష షేక్ విద్యార్థులకు సూచించారు. బుధవారం స్టేషన్‌ఘనపూర్ పరిధిలోని జ్యోతిరావుపూలే పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు కష్టపడి చదవాలని, లక్ష్యాలను నిర్ధారించుకొని వాటికి అనుగుణంగా కష్టపడి పదవాలన్నారు. లక్ష్యాలను చేరుకున్నప్పుడే జీవితానికి సార్థకత ఉంటుందన్నారు.

# పాక్ ప్రేరేపిత ఉగ్రవాదానికి బలైపోతున్నాం

### భద్రతామండలిలో భారత్ ఘాటు సమాధానం

**న్యూయార్క్ :** పాకిస్థాన్ ప్రేరేపిస్తున్న ఉగ్రవాదానికి భారత దేశం బలి అవుతోందని ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో పాకిస్థాన్‌కు ఘాటుగా బదులు చెప్పింది. ప్రపంచ ఉగ్రవాదానికి పాకిస్థాన్ ఒక నిలయంగా మారిందనీ, అదొక కీలక కేంద్రంగా మారిందని తీవ్రంగా విమర్శించింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతామండలి సమావేశంలో పాకిస్థాన్ ఉప ప్రధానమంత్రి, ఆ దేశ విదేశీ వ్యవహారాలమంద్రిర మహ్మద్ ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలకు ఐక్యరాజ్యసమితిలో భారతదేశ శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ ఘాటుగా తిరిగి సమాధానం చెప్పారు. ''బహుళ ప్రపంచం, సంస్కరణలు, ప్రపంచ పాలనావిధానం మెరుగుదల'' అనే అంశంపై జరిగిన చర్చ సందర్భంగా పాకిస్థాన్ ప్రతినిధి దార్ జమ్మూ కశ్మీరుపై చేసిన వ్యాఖ్యలకు హరీశ్ పైవిధంగా స్పందించారు. ''ఉగ్రవాదానికి పాకిస్థాన్ కేంద్రబిందువుగా మారింది, ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ పెంచిపోషిస్తోంది, ఐక్యరాజ్యసమితి గుర్తించిన 20 కంటే ఎక్కువ ఉగ్రవాద సంస్థలు సరిహద్దులు దాటి ఉగ్రవాద కార్యకలాపాలు చేయడానికి పాకిస్థాన్ మద్దతు ఇస్తున్నది, అందువల్ల ఉగ్రవాదంపై జరుగుతున్న పోరాటంలో తామే అగ్రభాగానిన నిలిచామని పాకిస్థాన్ తన వీపు తానే చరుచుకుంటూ అభినందనలు చెప్పుకోవడం అత్యంత హాస్యాస్పదమైన విషయం, పాకిస్థాన్ ద్వంద్వవైఖరికి నిదర్శనం, పాకిస్థాన్ పెంచిపోషిస్తున్న, వారు ప్రేరేపిస్తున్న ఉగ్రవాద సంస్థలకు భారత్ బలి అవుతోంది, జైషే మహ్మద్, హర్కత్ ఉలల ముజహదీన్ వంటి డజన్లసంఖ్యలో ఉగ్రవాద గ్రూపులకు పాకిస్థాన్ ఆశ్రయం ఇస్తోంది'' అని హరీశ్ భద్రతామండలిలో చెప్పారు. 1267 అల్ ఖైదా ఆంక్షల కమిటీ కింద పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న అనేక ఉగ్రవాద సంస్థలపైన, వ్యక్తులపైన భద్రతా మండలి జాబితాలో చేర్చింది. అమాయకులైన సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా చేసే ఉగ్రవాదాన్ని ఎవ్వరూ సహించరు, సమర్థించరు, భద్రతామండలి లాంటి అత్యున్నతమైన వ్యవస్థలో మంచి ఉగ్రవాదం, చెడ్డ ఉగ్రవాదం అనేదానికి తావు లేదు, ఉగ్రవాదం ఎక్కడైనా ఉగ్రవాదమే, ఉగ్రవాదాన్ని ఏ రాజకీయం సమర్థించదు, అందువల్ల పాకిస్థాన్ ప్రతినిధి దార్ ఈ విషయాన్ని గమనించాలి, వారు చేసే చర్చవల్ల భద్రతామండలిలో తదుపరి సమయం వృథా అవుతుంది'' అని ఆయన అన్నారు. జమ్మూ కశ్మీరు ఎప్పటికీ భారతదేశంలో ఒక అంతర్భాగమేనని ఆయన భద్రతామండలిలో స్పష్టం చేశారు. పాకిస్థాన్ చేసే దుష్ప్రచారం, తప్పుడు ప్రచారం ఎప్పటికీ వాస్తవాలను మార్చలేవని అన్నారు. గత ఏడాది జమ్మూ కశ్మీరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియను కూడా ఆయన భద్రతామండలి దృష్టికి తీసుకువచ్చారు. ఆ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో ప్రజలు విజయవంతంగా భారీ సంఖ్యలో పాల్గొన్నారని, ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. జమ్మూ కశ్మీరు ప్రజల ఎంపిక, వారి వాణి, వాదన, ఆలోచనలు చాలా స్పష్టంగా, బలంగా ఉన్నాయని చెప్పారు.

మండలి విస్తరణపై వ్యతిరేకత

### సంకుచితం,ఎంతోకాలం సాగదు

భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వాల విస్తరణను వ్యతిరేకించే దేశాలు, యథాతథస్థితిని కోరుకునే ఈ దేశాలు సంకుచిత దృష్టిని ప్రదర్శిస్తున్నాయనీ, ప్రగతిబాట వైఖరికి వ్యతిరేకంగా ఉన్నాయని, ఈ విధమైన వైఖరికి ఇంక ఎంతోకాలం సమ్మతి లభించబోదనీ భద్రతామండలిలో భారత్ స్పష్టం చేసింది. భద్రతామండలిలో జరిగిన చర్చ సందర్భంగా భారతదేశ శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడుతూ, గ్లోబల్ సౌత్ దేశాలు ఇంకెంతోకాలం ఈ యథాతథస్థితిని కొనసాగించడానికి ఇష్టపడబోవని, భారత్ సహా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న దేశాలకు భద్రతామండలి శాశ్వత సభ్యత్వానికి తగిన అర్హతలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం భద్రతామండలిలో 15 శాశ్వత సభ్యదేశాలు మాత్రమే ఉన్నాయి. మారిన ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా భద్రతామండలిలో శాశ్వతసభ్యదేశాల సంఖ్య పెంచాలని ముఖ్యంగా భారత్ కోరుతున్నది. ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు వేగంగా జరగాలని భారత్ ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్నది. ఐక్యరాజ్యసమితి చెల్లుబాటుకు సంస్కరణలు అత్యంత కీలకమైనవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

సంస్కరణల ఆవశ్యకత ఉందని భారత్ పదే పదే కోరుతోందనీ, ఈ సంస్కరణలకు భారత్ స్థిరంగా కట్టుబడి ఉందని, తన బలమైన వాణిని వినిపిస్తుందని హరీశ్ అన్నారు. ''మన ప్రపంచం మారింది, అందుకు తగ్గట్టుగా ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు రావాలి, ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి ప్రతిబింబించాలి, 1945 నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు, భద్రతామండలిలో సంస్కరణలు తెచ్చేందుకు అనేక దశాబ్దాలుగా జరుగుతున్న కృషిలో భారతదేశం ముందు పీఠిన నిలబడి తన వాదన వినిస్తోందని ఆయన గుర్తుచేశారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనీ గుటెర్రెస్ కూడా మాట్లాడుతూ, 80 ఏళ్ళ క్రితం ఐక్యరాజ్యసమితి ఏర్పడినప్పుడు సభ్యత్వం కేవలం 51 మాత్రమేననీ, ఈనాడు సభ్యదేశాలసంఖ్య 193కు చేరిందని చెప్పారు.

## రేపు సిఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/ మక్తల్ :** మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఈనెల 21వ తేదీ శుక్రవారం రోజు సిఎం రేవంత్ రెడ్డి పర్యటనకు మక్తల్ నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కోరారు. శుక్రవారం మధ్యాహ్నం 1 గంటలకు సిఎం రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రా నికి చేరుకుంటారని, మెడికల్ కాలేజీ ఆవరణలో నూతనంగా చేపట్టిన 100 పడకల మెడికల్ కాలేజీ, ఎంసిహెచ్ విభాగం (తల్లీబిడ్డల కేంద్రం) తో పాటు నర్సింగ్ కళాశాల, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పూర్తిగా మహిళల ఆధ్వ ర్యంలో నడపనున్న పెట్రోల్ బంక్‌ను ప్రారంభించడం, జిల్లా మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం జరిగే పబ్లిక్ మీటింగ్‌లో సిఎం రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జీ మంత్రి దామోదర్, ఉమ్మడి మహబూబ్ నగర్ శాసనసభ్యులు అందరూ పాల్గొంటారని, పెద్ద ఎత్తున మక్తల్ నియోజకవర్గ నుంచి సిఎం రేవంత్ రెడ్డి పర్యటనకు హాజరై విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు, రేపు జిల్లాలో ఫుడ్ కమిషన్ పర్యటన

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** నేడు రేపు (ఫిబ్రవరి20, 21) తేదీ ల్లో జిల్లాలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ పర్యటించనున్నట్లు జిల్లా పౌర ఫుడ్ కమిషన్ పర్యటించనున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్ తెలిపారు. నేడు (ఫిబ్రవరి 20) న ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు జడ్చర్లకు చేరుకుంటారు. జడ్చర్లలో రేషన్ షాపులు అంగన్వాడీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించ నున్నారు. జడ్చర్లలో రాత్రి బసచేసి 21వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.




## రాష్ట్ర మహాసభలు విజయవంతం చేద్దాం

### టియుసిఐ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

**ప్రజాపక్షం/జడ్చర్ల:** తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్లు వర్కర్స్ యూనియన్ టియుసిఐ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో ఫిబ్రవరి 21, 2025 నాడు జరుగు మహాసభలను జయప్రదం చేద్దాం. హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జడ్చర్ల పట్టణం కమిటీ పోస్టర్ తేది.19.02.2025 నాడు చెయ్యగా ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బి.శ్రీనివాస్ నాయకు లు జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మిల్లు వర్కర్స్‌కు సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలి. హమాలి ఆపరేటర్స్ దినసరి కూలీ గుమాస్తాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. మిల్ వర్కర్స్‌కు సామాజిక బోర్డు ఏర్పాటు చేయాలి. మిల్ వర్కర్స్‌కు సామాజిక భద్రత కింద కనీస పెన్షన్ నెలకు రూ. 6000లు అందించాలి. కనీసవేతనం జిఒ నెలకు రూ.26 వేలు ఉండే విధంగా రూపొందించాలి. మరణించిన వాళ్లకి 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్సు కల్పించాలి. పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. అధిక ధరలను తగ్గించాలి. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి అనేకసార్లు మంత్రులకు ఎమ్మెల్యేలకు అనేక సార్లు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదు. కావున నేడు పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడుస్తుంది. తక్షణమే హమాలీ మిల్లు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని దాని ద్వారా సంక్షేమ పథకాలు అందించాలని డిమాండు చేశారు. ఖమ్మంలో జరిగే మహాసభలను హమాలీ మిల్లు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్ర దం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, తిరుపతయ్య, సాయిలు, చెన్నయ్య పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్ మృతి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** మహ బూబ్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ డీసీసీ అధ్యక్షుడు ముత్యాలు ప్రకాశ్ (77)అనారో గ్యంతో బుధవారం మృతి చెం దారు. ఉమ్మడి జిల్లాలోనే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన పలు పదవులను అధి రోహించారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో ముత్యాల ప్రకాశ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా చురుగ్గా పనిచేశారు. 1981 లో మున్సిపల్ కౌన్సిలర్ బజార్ చైర్మన్, రీజినల్ ఫిలిం సెన్సార్ బోర్డు నెంబర్ జెడ్ ఆర్ యుసీసీ సభ్యుడిగా పనిచేశారు. 1999 2004 వరకు మున్సిపల్ చైర్మన్ గా, 2005 నుంచి 2012 వరకు డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగారు. 2012 లో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ముత్యాల ప్రకాశ్ మృతిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ బస్టాండులో వృద్ధుడు మృతి



**ప్రజాపక్షం/ బిజినేపల్లి :** మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఆవరణలో వట్టెం గ్రామానికి చెందిన గోవింద్(65) అనే అనాథ వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం వెలు గు చూసింది. బిజినేపల్లి రెండవ ఎస్సై రాజశేఖర్ మృతదేహాన్ని గుర్తించి నాగర్ కర్నూల్ ఏరియా ఆ సుపత్రికి తరలించారు. కాగ అనాథ వృద్ధునికి కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో సరైన భోజనం దొరకక అనారో గ్యంతో చనిపోయి ఉంటాడని పలువురు అనుమానిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టండి

### కలెక్టర్ ఆదర్శ సురభి



**ప్రజాపక్షం/పెబ్బేరు:** ఇందిరమ్మ ఇండ్ల కు ఎంపికై మంజూరు పత్రాలు అందిన లబ్దిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. బుధ వారం శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి, పెబ్బేరు మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఇంది రమ్మ ఇళ్ల లబ్దిదారులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. నాగసాని పల్లిలో 156 మంది లబ్దిదారులు గ్రామ సభ ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక కాగా, ఈర్ల దిన్నె గ్రామంలో 72 మంది లబ్దిదారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై మంజూరు పత్రాలు అందిన లబ్దిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవా లని విజ్ఞప్తి చేశారు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన తర్వాత దశలవారిగా నగదు లబ్దిదారులకు అందుతుందని చెప్పారు. ఇల్లు నిర్మాణం ప్రారంభిం చిన తర్వాత అనుమతులు ఇతరత్రా వాటి కోసం ఎవరైనా డబ్బులు కావా లని డిమాండ్ చేస్తే అధికారులకు తెలియజేయాలని, అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని చెప్పారు. కొత్తగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించే వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నగదు లబ్ది చేకూరుతుందన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన పలువురు లబ్దిదారుల ఇళ్లను సందర్శించారు. సమావేశంలో శ్రీరంగాపూర్ తహసీల్దార్ మురళి, పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మి, పెబ్బేరు ఎంపీడీఓ రవీంద్ర, శ్రీరంగాపూర్ ఎంపిడిఒ, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతిని ధులు, గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.

# 'మహబూబ్‌నగర్ ఫస్ట్' ఆర్థిక స్వావలంబనకు తొలి అడుగు






**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** మహబూ బ్‌నగర్ ఫస్ట్ వృత్తి నైపుణ్య స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు తొలి అడుగు అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ నవర త్నాలులో భాగంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో ఎంతో శ్రమ కోర్చి అందించిన వృత్తి నైపుణ్య శిక్షణను మొదటి బ్యాచ్‌లో 224 మంది మహిళలు విజయవంతం గా పూర్తి చేసుకున్నారని అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ ఫస్ట్ నవరత్నాలు వృత్తి నైపుణ్య శిక్షణ, కేంద్రం సెట్విన్ ఆధ్వర్యంలో మొదటి బ్యాచ్(2024–25) శిక్షణా పొందిన విద్యార్థుల కు మహబూబ్‌నగర్ ఫస్ట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహ బూబ్‌నగర్ శాసన సభ్యులు మహబూబ్‌నగర్ ఫస్ట్ నవరత్నా లు ద్వారా 9 రకాల కార్యక్రమా లు చేపట్టారని అన్నారు. వారు ఎప్పుడూ మహిళలు, యువత గురించి వారికి ఉపయోగపడే ఆలోచన లు చేస్తారని అన్నారు, విద్య, పాఠశాలల్లో మౌలిక వసతులు గురించి విద్యా నిధి కార్యక్రమంలో ప్రారంభించారని విద్య మంచి స్పందన వస్తోందని అన్నారు.

మొదటి బ్యాచ్ మహిళలు మూడు రకాల కోర్సుల్లో శిక్షణా పొంది ఆర్థిక స్వావలంబన దిశ గా మొదటి అడుగు వేశారని అన్నారు. నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలు ఎవరిపై ఆధారపడకుం డా ఆర్థిక స్వావలంబన సాధించి తమ కుటుంబం బాగు పడుతుందని అన్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఇతర మహిళ లకు మార్గదర్శకం అన్నారు. 3 కోర్సులు పూర్తి చేసిన మహిళలు మార్చి3 న నిర్వహించి పరీక్ష లో ఉత్తీర్ణత పొందుతారని అన్నారు. కోర్సులలో శిక్షణ పొందడంతో పాటు ఉపాధి కూడ ముఖ్యమని అన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ వృత్తి నైపుణ్య శిక్షణ పొందిన 224 మంది మహిళలు మీరే మహబూబ్‌నగర్ రోల్ మోడల్స్ మీరు శక్తికి ప్రతి రూపం అని అన్నారు. ఒక కార్య క్రమాన్ని మొదలు పెడితే ముందు కుటుంబానికి, ఆ తర్వాత సమాజానికి ఉపయోగపడుతుందనే ఒక మంచి ఆలోచన, సంకల్పం తో ఈ కార్యక్రమంలో రూపొందించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే మీలో దాగిన టాలెంట్ ను ప్రపంచా నికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ శిక్షణ తరగతులను ప్రారంభించ డం జరిగిందన్నారు. మయూరి అనే బ్రాండ్ ను మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా విస్తరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి సతీమణి లక్ష్మీ ప్రసన్న మహిళలు కలిసి జిల్లా కలె క్టర్, జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అతిథుల ను అలరించాయి.

అనంతరం ముఖ్య అతిథులు శిక్షణ పొందిన మహిళలకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి ముడా చైర్మన్ మల్లు నర్సిం హ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పరిశ్రమల శాఖ జి.ఎం ప్రతాప్ రెడ్డి , డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్ డిఏ స్ఓ శ్రీనివాస్ లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ తదిత రులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సేవాకేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ప్రతి నిధి:** సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజ కీయ, కుల సమగ్ర సర్వేలో డోర్ లాక్, వివిధ కారణాలతో వివరాలు నమోదు చేసుకొనని వారు ఈ నెల 28 వరకు ప్రభుత్వం మరొక అవకా శం కలిపించాందని జిల్లా కలెక్టర్ విజయేందిర బో యి అన్నారు. బుధ



వారం గండేడ్ మండల, ఎం.పి. డి.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రంను కలె క్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజాపాలన సేవా కేంద్రా నికి ఎవ రైనా దరఖాస్తు చేసుకు న్నారా అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సంబంధిత ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన సహాయ కేంద్రాల లోను అలా గే మున్సిపల్ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పా టు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. అదే విధంగా వెబ్‌సైట్‌ను ఫారం డౌన్ లోడ్ చేసుకొని వివరాలు పూర్తి చేసి సంతకం తో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సమర్పించవచ్చని ఆమె తెలిపారు. ప్రజాపాలన సేవ కేంద్రం కు వచ్చి న దరఖాస్తులు వెంటనే వెంటనే వివరాలు నమోదు చేసు కోవాలని, ఎన్యుమారెటర్‌లు అందుబాటులో ఉండాలని అన్నారు. అనం తరం తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ధరణి పోర్టల్ పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు సమీక్షించి పెండింగ్‌లో ఉంచ కుండా పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమం లో తహశీల్దార్ శ్రీనివాస్, డి.టి. సువర్ణ తదితరులు ఉన్నారు.



# ఉదండాపూర్‌లో సర్వే చేయిస్తాం....బోగస్‌లను ఏరేస్తాం

### ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వెల్లడి

**ప్రజాపక్షం/జడ్చర్ల:** ఉదండాపూర్‌లో తప్పకుం డా సర్వే జరుగుతుంది. అందులో బోగస్ లబ్దిదా రులను ఏరివేసి నిజమైన నిర్వాసితులందరికీ న్యాయం చేయడం కూడా జరుగుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో సర్వే పూర్తి కాగా ఉదండాపూర్‌లో సర్వే జరిగితే తమ దొంగతనం బయటపడుతుందని బీఆర్ఎస్ నాయకులే సర్వే జరగనివ్వకుండా అడ్డుకుంటున్నారని విమర్శిం చారు. జడ్చర్లలో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివా ళు లు అర్పించిన అనంతరం తనను కలిసిన కొందరు మీడియా ప్రతినిధులతో అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ, ఉదండాపూర్‌లో నివాసం ఉన్న ట్లుగా గతంలో 1005 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అయితే వాస్తవానికి అందులో 570 మంది మాత్రమే ఉదండాపూర్‌లో నివాసం ఉంటున్న నిర్వాసితులు కాగా మిగిలిన వారందరూ బీఆర్ఎస్ నేతలు చేర్చిన బోగస్ లబ్ది దారులని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అసలైన లబ్దిదారులతో పాటుఉగా బోగస్ లబ్దిదా రులకు కూడా ప్రభుత్వం నుంచి ఇళ్ల పరిహా రాలు ఇప్పించాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిం చారని ఆరోపించారు. అయితే తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వారి పాచిక పారలేదన్నారు. ప్రస్తుతం వల్లూరు గ్రామంలోనూ, ఇతర తాండాల్లోనూ సర్వే పను లు పూర్తి కాగా ఉదండాపూర్‌లో మాత్రం సర్వే జరగనివ్వకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు. సర్వే చేస్తే ఎవరికి ఇళ్లు రావాలో, ఎవరికి స్ట్రక్చర్ పైసలు రావాలో వారికి వస్తాయన్నారు. ఉదండా పూర్‌లో సర్వే జరిగితే తమ దొంగతనం బయట పడుతుందనే బయంతోనే బిఆర్ఎస్ నేతలు సర్వే దుయ్యబట్టారు. అయితే ఉదండాపూర్‌లో సర్వే జరిపి తీరుతామని, అక్కడున్న బోగస్ లబ్దిదారు లకు ఏరివేసి నిజమైన నిర్వాసితులందరికీ న్యా యం చేస్తామని స్పష్టం చేశారు. తమ కాంగ్రెస పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద రూ.42 కోట్ల రూపా యలు తాండాలకు చెందిన నిర్వాసితుల ఖాతా ల్లోకి జమ కావడం జరిగిందని గుర్తు చేశారు. ఇది కాకుండా రెండు రోజుల క్రితమే దీనికి సంబంధించి మరో రూ.71 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలోకి వచ్చాయని అనిరుద్‌రెడ్డి వెల్లడించారు. దీంతో ఆ తాండాల వారందరికీ ప్లాట్ల కేటా యిం పులు పూర్తి కావడంతో పాటు గా స్ట్రక్చర్ పైసలు కూడా వారి అకౌంట్లోకి రావ డం జరుగుతుందని వివరించారు. వల్లూరు, ఉదండాపూర్ గ్రామాల కు అవార్డు పాసైతే ఆరు నెలల లోపుగా వారికి రావాల్సిన నిధులన్నీ తాను తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి కూడా ఈ సమస్య వెళ్లిందన్నారు. తాను అధికార పక్షానికి చెందిన శాసనసభ్యుడైనప్పటికీ ఎప్పుడు కూడా నిర్వాసితుల పక్షమే ఉంటానని అనిరుద్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు.



## జాబ్‌మేళాలో మహిళలు ఎంపిక

**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ :** టాస్క్‌సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో ఇటీవల పట్టణకేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహిళా జాబ్‌మేళాలోద్వారా ఎంపికచేసిన 50మంది మహిళ లు తుక్కుగూడలోని ప్రముఖ ఎల్రక్ట్రానిక్స్ కంపెనీలో బుధవారం ఇంట ర్వ్యూకి హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూ ప్రక్రియద్వారా 40మంది మహిళలు ఉద్యోగం సాధించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. వీరంతా శుక్రవారం నుంచి విధులకు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఐక్యత సభ్యులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/అచ్చంపేట:**పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో మంచినీటి ట్యాంకులో ఓ విద్యార్థి ఉమ్మివేసిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ విషయంపై పోలీసులను విచారణకోరగా విద్యార్థి తోటి విద్యార్థులముందు నీటిట్యాంకులో ఉమ్మివేసినట్లు విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు స్థానిక విద్యార్థి సంఘం నాయకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/ మక్తల్ :** భూములు కోల్పోయే రైతుల కు తగిన పరిహారం అందిస్తాం. భూసేకరణకు రైతు లు సహకరించాలి మక్తల్, పేట, కొడంగల్ ఎత్తిపో తల పథకంలో భాగంగా చేపడుతున్న భూసేకరణ సర్వే కు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ ఏ.రవికుమార్, సూచించారు. ఎమ్మెల్యే నివాసంలో చేపట్టిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ నారాయణపేట్ జిల్లా వాసుల దశాబ్దాల కల అయిన 69 జీవోను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంగా నామకరణం చేస్తూ. ఈ పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. మక్తల్ ప్రాంతం నుంచే నీటిని ఎత్తిపోసి మక్తల్ పరిధిలోని జక్లేర్, గుడిగండ్ల, ఉట్కూరు మండలంతో పాటు నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలకు ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. అయితే రాజకీయ విపక్షాలు దురుద్దేశంతో రైతులను రెచ్చ గొట్టి భూసేకరణ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నా యని, వారి ఉచ్చులో రైతులు పడవద్దన సూచించా రు. ప్రస్తుతం సర్వే జరుగుతుందని, ఈ సర్వే జరిగి తేనే ఎవరి పొలాలు కోల్పోతాయో తెలుస్తుందని, ఈ సర్వేని అడ్డుకోవద్దని సూచించారు. భూములు కోల్పోయే రైతులకు వందశాతం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు నష్టపరిహారం అందించేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రభుత్వం తో కొట్లాడి నిధులు మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు. వేల ఎకరాలకు సాగునీరు అందించే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకాని రైతులు పూర్తిస్థాయిలో సభకరించాలని కోరారు. కార్యక్ర మంలో నాయకులు పంచలింగాల నగేష్, గద్వాల రవి కుమార్, బోయ సరసింహ లు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా మరింత ఎత్తుకు



**ప్రజాపక్షం/బిజినేపల్లి:** మహిళలు మరింత ఆర్థికంగా పారి శ్రామికవేత్తలుగా ఎదగాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బిజినేపల్లి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లో నూతన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కేవలం ఒక ప్పుడు వంటింటికే పరిమితం అయ్యే వారిని తెలిపారు. కానీ నేడు అలాంటి పరిస్థితులకు భిన్నంగా వారు వివిధ రంగా లలో పురుషులతో సమానంగా రాణిస్తూ ముందుకు సాగు తున్నారని తెలిపారు. మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, వ్యాపారపరంగా ఎదగడానికి ఎక్కువ సమయం పట్టదని తెలిపారు. మహిళల కోసం తమ ప్రభుత్వం ప్రత్యేకంగా వివిధ రకాల పథకాలను అమలు చేస్తూ వారి యొక్క ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు సహకారం అందిస్తుందని అన్నారు. ప్రతి పురుషుని విజయం వెనుక మహిళా కృషి ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వ్యవసాయ రంగాల అను బంధంతో పాటు కిరాణం, గాజుల దుకాణాలు బ్యూటీ పార్లర్, టైలరింగ్, పేపర్ ప్లేట్ల తయారీ వివిధ రకాల వాటి లో వారు ఎంతో నేర్పు నైపుణ్యంతో ముందుకు నడుస్తూ ఆర్థి కంగా ఎదుగుతున్నారని వారు అన్నారు. మండలంలో నాగ ర్‌కర్నూల్ అనంతరం ఇక్కడ ఇందిరా మహిళా క్యాంటీన్ ఏర్పా టు చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి యొక్క అక్క చెల్లెలు అమ్మలకు ఐకెపి ద్వారా వివిధ రకాల రుణాలను ఇచ్చి వారిని ప్రోత్సాహిస్తుందని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మిద్దె రాములు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్తార్, మండల మాజీ సర్పంచు తిరుపతయ్య, మాజీ ఉప సర్పంచు నగేష్, మాజీ సర్పంచులు శ్రీశైలం, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, మండల మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్, కిజర్, మండల సీనియర్ నాయకులు కత్తి ఈశ్వర్, పందు నాయక్, చందునాయక్ , డిపిఎం నరసింహులు, ఏడి లక్ష్మి నారాయణ, ఎపిఎం విజయ, సిసి మహిళా సభ్యులు మహి ళా సంఘ సభ్యులు భగవంత్ గౌడ్, ముక్తార్, వెంకటేష్ గౌడ్, మహిళా సమాఖ్య సిబ్బంది, మహిళలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/బిజినేపల్లి:** హిందూ సామ్రాజ్య స్థాపకు డు ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమా లలు వేసి 395వ జయంతి వేడుకలను యువజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, హిందూవులు ఘనంగా నిర్వహించారు. మండలం



లోని, గంగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, పాలెం, బిజినేపల్లి, వట్టెం, మహదేవునిపేట, మంగనూర్, వడ్డె మాన్ తదితర గ్రామాల్లో బుధవారం శివాజీ చరిత్రను వివరించారు. ఖానాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణం ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నాయకులు, యువకులు శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా వేడుకలు చేశారు. ఈ సంద ర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మరాఠ యో ధుడిగా పశ్చిమ భారతదేశానికి ఏకం చేయడంతో పాటు మొగలాయిలను ఎదిరించిన ధీరుడని కొనియా డారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజా రాంప్ర కాశ్, హెచ్ఎం, శ్రీధర్, ఉపాధ్యాయుల రత్నశేఖర్, రాజప్ప, కొముులయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్‌లో:** జ్యోతిరావు పూలే బిసి సంఘం, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో స్థానిక మక్తల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన ఛత్రపతి శివాజీ మహా రాజ్ 395 వ జయంతి కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి వివిధ సంఘాలు, పార్టీల నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. జ్యోతిరావు పూలే బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ మాట్లాడుతూ తన సైన్యంలో 70 శాతానికి పై గా ఈ దేశ ముస్లిం సైనికులను నియమించుకుని, ఢిల్లీ మొగులులపై వీరోచిత పోరాటాలు చేసి మరాఠ రాజ్యాధికారం చేపట్టాడని. బహుజన బిడ్డలు పూలే, అంబేద్కర్ దృక్కోణం నుండి శివాజీ మహారాజ్ వాస్తవ చరిత్రను అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు.

**శివాజీ ఆశయాలు కొనసాగిద్దాం:ఎమ్మెల్యే యెన్నం**

ఛత్రపతి శివాజీ ఆశయాలు కొనసాగిద్దాం అని మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొ న్నారు. పాలకొండ ఎక్స్ రోడ్ బైపాస్ లో గల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివాజీ అపజయం ఎరుగని వీరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పటేల్ శ్రీని వాస్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మా రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,పి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఉండవెల్లిలో:** స్వాతంత్ర సమరయోధులలో ఛత్రపతి శివాజీ మహారాజ్ తరతరాలకు స్ఫూర్తి ప్రదాత అని ఆయన జయంతి వేడుకలను బుధవారం నాడు ఛత్ర పతి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూల మాల వేసి జయంతి వేడుకలు జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, మద్దిలేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



**నాగర్‌కర్నూల్‌లో:** నాగర్‌కర్నూల్ మండలం మంతటి చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయం తి ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి శివాజీ మహారాజ్ విగ్రహా ఆవిష్కరణకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీమార్కెట్ కమిటిచైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, కొండనగేష్, పాపిరెడ్డి, శివా జియూత్ మంతటిగ్రామస్తులు పాల్గొన్నారు.

**ఐతోల్ గ్రామంలో సందడిచేసిన నాగ్ అశ్విన్ :** తాడూరు మండలంలోని ఐతోల్ గ్రామంలో కల్కిచిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ బుధవారం సందడిచేశారు. గ్రామంలో ఏర్పాటుచేసిన ఛత్రపతిశివాజీ విగ్రహ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామానికి వచ్చారు. ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డితోకలిసి ఛత్రపతి శివాజీవిగ్రహాన్ని ప్రారంభించారు. విగ్రహావిష్కరణకు సహకరించినదా

## ఇసుక నిల్వలను తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం / పెబ్బేరు :** వనపర్తి జిల్లాలో ఇసుక రీచు లపై తహసీల్దార్లు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం పెబ్బేరు మండల పరిధిలోని షాఖాపురం గ్రామ సమీ పంలో ఉన్న ఇసుక రీచును, రాంపురం గ్రామ శివా రులో అధికారులు సీజ్ చేసిన ఇసుక నిల్వలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఇసుక రీచులపై సంబంధిత మండలాల తహసీల్దార్లు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని ఆదేశిం చారు. రాంపురంలో ఇటీవల అధికారులు సీజ్ చేసిన ఇసుక నిల్వలను జాగ్రత్తగా పర్యవేక్షణలో ఉంచాలని విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి సూచించారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణలో నిఘా ఉంచాలని చెప్పారు. పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మి, ఇతర రెవెన్యూ అధికా రులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం



**ప్రజాపక్షం/కల్వకుర్తి :**పుట్టినరోజు సందర్భంగా సేవా కార్య క్రమాలు నిర్వహించడం అభినందనీయమని కల్వకుర్తి పట్టణ మాజీస ర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్ట ణానికిచెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా విభా గం నాయకురాలు రెహనాబేగం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటిపరిధి 19వ వార్డులోని అంగన్‌వాడికేంద్రంలో పిల్లలకు పలకలను పంపి ణీచేశారు. అనంతరం అంగన్‌వాడికేంద్రం పిల్లలతో కలిసి కాంగ్రెస్‌పార్టీ మహిళావిభాగం నాయకురాలు రెహనాబేగం కేక్‌కట్‌చేసి తనకుమార్తె పుట్టినరోజు వేడుకను ఘనంగా జరు పుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ములశ్రీకాంత్‌రెడ్డి, మాజీకౌన్సిలర్లు గోపిరెడ్డి, మార్కెట్ అంగన్‌వాడిటీచర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో దొంగల హల్‌చల్

**ప్రజాపక్షం/అచ్చంపేట :** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో వరుస దొంగతనాలతో కలకలం రేపుతున్నా యి. గతమూడురోజులనుండి అచ్చంపేట మున్సిపల్‌కేంద్రం పరిధిలో రెండు దొంగతనాలుచేసి పోలీసులకు సవాల్ విసి రారు. పట్టణంలోని టీచర్స్‌కాలనీలో ఇంటిఅద్దెకోసమంటూ బుర్కాలు ధరించి ఉన్న ఇద్దరు మహిళలు యజమానురాలిపై దాడిచేసి 12తులాల పుస్తెలతాడు అపహరించుకొని పోయా రు. నడింపల్లిలో జరిగిన ఘటనలో పట్టపగలే బాధితులు వ్యవసాయం చేసుకొని ఇంటికిరాగా ఇంట్లో ఉన్న 5తులాల బంగారం, రూ.80వేలనగదు, 70తులాలవెండి దోచుకెళ్లిన ట్లు ఇంటి యజమాని బలసయ్య తెలిపారు. ఈ విషయంపై అచ్చంపేట పోలీసులను విచారించగా కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ రమేష్ తెలిపారు.

## ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

**ప్రజాపక్షం/కొందుర్గు:** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మహబూబ్‌నగర్ ఎంపి డికె ఆరుణ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీఉమా మహేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మాణం చేసిన హనుమాన్ దేవాలయంలో శ్రీనాగ ధ్వజ స్థంభ, శిఖర ప్రతిష్టాపణలో బుధవారం ఎంపి డికె ఆరుణ పాల్గొన్నారు. కార్యక్రమంలో అంజనేయ స్వామి దేవాలయం నిర్మాణ కమిటీ చైర్మెన్ కందుకంల లక్ష్మయ్యగౌడ్, అందె బాబయ్య, నాయకులు కె మనోహర్‌రెడ్డి, చెంది మహేందర్‌రెడ్డి,చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి, బోయ అశోక్, శ్రీశైలం, శంకర్, ప్రభులింగం పటేల్, సున్నాల అంజయ్య, కె సుధాకర్, కె రాజు గౌడ్, సురేష్ పాల్గొన్నారు.

# మహానగరి

## 26న జాగరణ మహోత్సవం

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 26న జాగరణ మహోత్సవం కూకట్‌పల్లిలోని కైత్లాపూర్ మైదానంలో నిర్వహించనున్నట్లు స్వయంభూ సాలగ్రామ శ్వేతార్క గణపతి సహిత శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఈ ఆధ్యాత్మిక మహోత్సవం సాయంత్రం 4 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు జరుగుతుందన్నారు. పంచాక్షరి మంత్ర జప జాగరణ, మహారుద్రాభిషేకం, వేదపారాయణం, జపం, అభిషేకాలు, స్వామిజీల ప్రవచనాలు ఉంటాయన్నారు. సమావేశంలో డా.జి.వెంకటేశ్వర్ రాజు, వీరబ్రహ్మాంజనేయప్రసాద్, మద్దూరి పవన్‌కుమార్ శర్మ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సిఎంను కలిసిన టిఎన్‌జిఒస్ నాయకులు



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** పెండింగ్ ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ బిల్లులు బకాయిల సమస్యను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబులను టిఎన్‌జిఒస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీష్, డాక్టర్ ఎస్ఎం హుస్సేని(ముజీబ్), రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మణ్ లు బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు.ఉద్యోగుల సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని సిఎం సానుకూలంగా స్పందించారని టిఎన్‌జిఒస్ నాయకులు తెలిపారు. అదేవిధంగా టిఎన్‌జిఒస్ సంఘం ఏర్పడి 80 సంవత్సరాల వార్షికోత్సవన్ని ఎల్‌బి స్టేడియంలో ఏప్రిల్ నెలలో నిర్వహించ కార్యక్రమానికి సిఎం ముఖ్య అతిథిగా హాజరు కావాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టిఎన్‌జిఒస్ అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, రంగారెడ్డి జిల్లా జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివితే ఫలితాలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/కొందుర్గు:** విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదువాలని, అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రం శివారులో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను, కళాశాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయా, భోజనం రుచికరంగా ఉంటుందా అంటూ విద్యార్థులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. పాఠశాలలోని తరగతి గదులను, వంటశాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో నాగ ధ్వజ స్థంభ, శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఛత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మెన్ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఎ కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి కావలి యాదయ్య, కె రాములు గౌడ్, పురుషోత్తంరెడ్డి,బోరిగె నరేందర్, గోవర్ధన్ గౌడ్, జిబి కృష్ణ, రవి, మల్లయ్య, బి మాణయ్య, శ్రీను, పి యాదయ్య, యాదగిరి, ఆర్ రామస్వామి, జి ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో బిల్లులు రాక నిరసన వ్యక్తం చేసిన రైతులు



**ప్రజాపక్షం/యాచారం :** సకాలంలో పాల బిల్లు రాక పోవడంతో మదర్ డైరీ సెంటరుకు పాలు పోస్తున్న రైతులు బుధవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలను పారపోసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత మూడు నెలలుగా పాల బిల్లు చెల్లించకపోతే మేం ఎలా బతకాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలుగా పాల బిల్లు దాదాపు రూ.40 లక్షల వరకు ఉంటుందని రైతులు తెలిపారు. పాల బిల్లు ఇవ్వాలని పలుమార్లు మదర్ డైరీ నిర్వాకులను అడిగిన సరైన స్పంధన రాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బయటి నుండి ట్యాకర్ల ద్వారా పాలను కొనుగోలు చేసి వారికి డబ్బులు ఇస్తున్నారు తమకు ఎంతుకు ఇవ్వడంలేదని మదర్ డైరీ నిర్వాహకులపై అగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తే సహించేది లేదని మదర్ డైరీ సొసైటీ చైర్మన్ మహేంధర్‌రెడ్డి హెచ్చరించారు. మదర్ డైరీని విజయ డైరీలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బైకని జనార్ధన్, గొట్టే అంజయ్య, సంజీవ, శ్రీనివాస్, నర్సింహ్మా, దండేం నర్సింహ్మా పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి సహకారం



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** దేవాలయ నిర్మాణానికి దాత సిమెంట్ బహుకరణ చేశారు. బుధవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22,23 వార్డుల్లో కేశంపేట రైల్వే గేటు సమీపంలో ఉన్న కట్ట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన సత్రం భవన నిర్మాణానికి 4వ వార్డుకు చెందిన సిహెచ్ కుమార్ 25బస్తాల సిమెంట్‌ను అందజేశారు. అమ్మవారి దేవాలయ నిర్మాణానికి సహకారం అందించిన కుమార్‌ను ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, ప్రధాన కార్యదర్శి అందె జంగరాజ్, ప్రచార కార్యదర్శి మంచిర్యాల సురేష్, సల్ల మహేష్, అశోక్‌లు అభినంధించారు. అమ్మవారి దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదాత సత్రంకు దాతలు సహకారం అందించాలని కోరారు.

## బంజారాలకు రిజర్వేషన్ల ఘనత ఇందిరాగాంధీదే

మధుయాష్కీ గౌడ్, రవీంద్ర నాయక్





**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** బంజారాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఇందిరాగాంధీకే దక్కిందని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్‌బి నగర్ ఇంచార్జి మధుయాష్కీ గౌడ్, మాజీ మంత్రి ధీరావత్ రవీంద్ర నాయక్, సీనియర్ ఐఎఎస్ అధికారిణి బి.భారతి నాయక్‌లు అన్నారు. బుధవారం హస్తినాపురం డివిజన్‌లోని కాటం పార్వతమ్మ కాలనీలో కాలనీ అధ్యక్షుడు ఎన్.జానికీరాములు నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో ఎంతో మంది గిరిజన బిడ్డల త్యాగం ఉందని, వారి పోరాటాన్ని, త్యాగాన్ని గుర్తించకుండా గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గిరిజనుల పక్షమేనని.. ఇందిరా గాంధీ హయాంలో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించి వారికి అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ప్రభుత్వంలోను కేంద్ర మంత్రిగా బలరాం నాయక్ లాంటి బంజార నాయకులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. మాజీ ఎంపి రవీంద్ర నాయక్ తెలంగాణ కోసం ఎంతో పోరాటం చేశారని, తన రాజీనామాతో తెలంగాణ ఆవశ్యకతను చాటి చెప్పారని గుర్తుచేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో బంజారాలను పట్టించుకోలేదని, గిరిజన తండాలను గ్రామపంచాయితీలు చేస్తామని పంగనామాలు పెట్టారని, పేద, గిరిజన పిల్లలు చదివే వేలాది ప్రభుత్వ పాఠశాలను మూసేశారని పేర్కొన్నారు. అంతేగాకుండా కెసిఆర్ తన పాలనలో పోడు భూములను, అసైన్డ్ భూములను పేదల నుంచి లాక్కున్నాడని ఆరోపించారు. గిరిజనలు తమ బిడ్డలను అమ్ముకునే దుస్థితికి కెసిఆర్ పాలన కొనసాగిందన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మాత్రమే బంజారా గిరిజనులకు న్యాయం చేస్తుందన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. మాజీ ఎంపి రవీంద్ర నాయక్ మాట్లాడుతూ తాను తెలంగాణ కోసం పార్లమెంట్ సభ్యుడిగా రాజీనామా చేసిన సమయంలో.. భావోద్వేగంతో మధుయాష్కీ గారు కన్నీరు పెట్టుకున్నారని గుర్తుచేశారు. సీనియర్ ఐఎఎస్ అధికారిని భారతి నాయక్, స్థానిక కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు ధంజిలాల్ నాయక్, పాండు నాయక్, వస్త్రాం నాయక్, రమావత్ పద్మ నాయక్, వజీర్ ప్రకాష్ గౌడ్, కేతావత్ రేమష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అశోక్‌గౌడ్, బుడ్డ సత్యనారాయణ, సత్యంచారి, సయ్యద్ పాష పాల్గొన్నారు.

### పదేళ్లలో అభివృద్ధికి నోచుకోని కాలనీలు

గత పది ఏళ్లలో అభివృద్ధికి నోచుకోని ఎల్‌బి నగర్... నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధికి ఎల్‌బి నగర్ నియోజకవర్గం నాంది పలికిందని మధుయాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం హస్తినాపురం డివిజన్‌లోని సప్తగిరి హిల్స్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ కలిసి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాల కబ్జాలు, ఆక్రమణలతోనే పాలన సాగించిన గత పాలకులు, రోడ్లు, డ్రైనేజీ కోసం అడిగితే ప్రజాప్రతినిధులను ఇబ్బందులు పెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీళ్లు అందిస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి ఎల్‌బి నగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, కుట్ల నరసింహ యాదవ్, మకుటం సదాశివుడు, వేణుగోపాల్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ కాలనీ అధ్యక్షులు సందడి మోహన్‌రెడ్డి, పల్లా గణేష్‌రెడ్డి, దేరంగుల కృష్ణ, దాము మహేందర్ యాదవ్, దుర్గారెడ్డి, సాయి నికేష్, కేతావత్ రమేష్ నాయక్, కొండోజు శ్రీనివాస్, అంతటి శ్రీనివాస్ గౌడ్, మమతా మల్లేష్ గౌడ్, సాయిరాంరెడ్డి పాల్గొన్నారు.

## విధిగా హెచ్ఐవి స్క్రీనింగ్ నిర్వహించాలి





రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్‌లో విధిగా హెచ్ఐవి స్క్రీనింగ్ నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిస్టిక్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి ఎయిడ్స్(ది)రంగారెడ్డి సంయుక్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లతో రివ్యూ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఐవి స్క్రీనింగ్ డాటా రిజిస్టర్ ఫర్ హెచ్ఐవి స్క్రీనింగ్ డేటా రిజిస్టర్ ఫర్ ఎంఎల్ హెచ్ పీస్ రిజిస్టర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో విధిగా హెచ్ఐవి స్క్రీనింగ్ నిర్వహించా లని,ప్రతి ఒక్కరూ ప్రతినెల హెచ్ ఎంఐఎస్ రిపోర్టింగ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఐఒ లు,అలాగే అన్ని శాఖల ప్రోగ్రాం ఆఫీసర్స్,దిశా ప్రోగ్రాం మేనేజర్, సిబ్బంది,అన్ని ఆరోగ్య, ఆయుష్మాన్ ఆరోగ్య మంది ర్ ఎంఎల్ హెచ్‌పిలు పాల్గొన్నారు.

## కంటి చూపు లోపాలు నియంత్రించేందుకే వైద్యశిబిరాలు

డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మి



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** విద్యార్థుల్లో కంటి చూపు లోపాలను నియంత్రించేందుకు ప్రభుత్వం ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని షాద్‌నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మి వివరించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్‌బిఎస్‌కేటిముల ద్వారా కంటి లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి కంటి వైద్యులతో పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కంటి చూపు లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడంతోపాటు తగిన ముందులు అందించనున్నట్లు తెలిపారు. వచ్చేనెల మార్చి, ఏప్రిల్ నెలల్లో పరీక్షలు ఉన్న నేపధ్యంలో కంటి లోపాలు ఉండరాదనే కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చదువుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత, డాక్టర్ సౌజన్య, డాక్టర్ పద్మాలత, పిఎంఓఓ చంద్రశేఖర్, రమేష్, నరేందర్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ శ్రీనివాసులు, ఆర్‌బిఎస్‌కె టీమ్ వైద్యాధికారులు విజయలక్ష్మి, రాగిణి, కార్తిక్, సంధ్య పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని పెంపొందించిన ఛత్రపతి

సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు సామిడి శేఖర్‌రెడ్డి

ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** మత సామరస్యాన్ని పెంపొందించిన బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ అని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం నాగోల్ డాంగేభవన్‌లో ఎఐటియుసి ఎల్‌బినగర్ నియోజకవర్గం కార్యదర్శి రమావత్ సక్రునాయక్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహతో కలిసి శేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యధర్శి కందుల సుధాకర్, గిరిజన సమాఖ్య నియోజకవర్గం కార్యనిర్వాహణ అధ్యక్షులు శంకర్‌నాయక్, అనిత, శోభ, పార్వతమ్మ, లింగస్వామి యాదగిరిరెడ్డి, హేమలత, మంజు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...** చత్రపతి శివాజీ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తి అని, వెన్ను చూపని ఆయన పోరాటం నవతరానికి ఆదర్శమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆర్‌కెపురం డివిజన్ ఎన్‌టిఆర్‌నగర్‌లో చత్రపతి శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ నగర్ చింతచెట్ల బస్టాప్ వద్ద శివాజీ జయంతిని నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఖిల్లా మైసమ్మ దేవాలయ ఛైర్మన్ సురేష్‌కుమార్, రాజునాయక్, ఎల్‌బినగర్ సిఐ వినోద్‌కుమార్, ఎస్ఐ మల్లయ్య, నాయకులు పెద్దవూర సైదులు, జహంగీర్, పాండు, స్వామి యాదవ్, వాశాల్, కిరణ్‌గౌడ్, పప్పు, రవి, రఘు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్‌బి నగర్ :** ఎల్‌బి నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. ర్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





యువతకు పోరాట స్ఫూర్తి

**మాన్సూరాబాద్ డివిజన్‌లో..** ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మాన్సూరాబాద్ డివిజన్‌లోని జడ్జెస్ కాలనీలో శివాజీ విగ్రహానికి, ఎల్‌బి నగర్ వార్డు కార్యాలయంలో చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో జక్కిడి రఘువీర్‌రెడ్డి, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

### యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**షాద్‌నగర్:** యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని దైర్యంగా అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా షాద్‌నగర్‌లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఛత్రపతి శివాజీ యూత్, భజరంగ్ దళ్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మొఘల్ చక్రవర్తులకు ఎదురు తిరిగి పోరాడిన యోధుడు ఛత్రపతి శివాజీ అని, హిందూ దేవాలయాలకు, మహిళలకు రక్షణగా నిలిచి చరిత్రలో గొప్ప వ్యక్తిగా ఉండిపోయారన్నారు. మహిళలు అంటే అపారమైన గౌరవం ఉండే ఛత్రపతి శివాజీ గారిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కాంగ్రెస్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, బస్వం, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, పురుషోత్తంరెడ్డి, లింగారెడ్డిగూడ అశోక్, సీతారాములు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాల వైపు యువత నడిచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పట్టణంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బండారి రమేష్, బిజెపి రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెర్ నరేందర్, హిందూ వాహిని నేత చెట్ల వెంకటేష్, మురళి పాల్గొన్నారు.





**షాబాద్ :** ఛత్రపతి శివాజీ చూపిన బాటలో యువత ఆలోచించాలని హిందు ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు బాస్కర యోగి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ నుండి షాబాద్ వరకు ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండలంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అథితులుగా అమోఘ్ దేశ్‌పతి, శివానంద స్వామి మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం పాల్గొన్నారు. కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ సభ్యులు మద్దూర్ పాండు, చందిప్ప జంగయ్య, బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**యాచారం :** చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోని యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మాజీ ఎంపిటిసి ఈదుల కంటి లక్ష్మి పతి గౌడ్ అన్నారు. బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి పతి గౌడ్, ఇబ్రహింపట్నం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గౌరిగే హరికిషన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటిరీయల్ పంపిణి చేశారు. కార్యక్రమంలో నాయకులు అక్బర్, కంబాలపల్లి రమేశ్, దేవ్ సింగ్, గుండ మల్ల వంశి, జంగయ్య, కిషన్, ఎమ్మే శ్రీశైలం, రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.











## ఆర్‌టిసిని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళాలి

**ప్రజాపక్షం/కాప్రా :** సిబ్బంది, అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రయాణీకులకు సరైన సేవలందించటం ద్వారా ఆర్టీసీని అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లాలని కుషాయిగూడ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ఆనంద రావు సూచించారు. బుధవారం డిపోలో శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోటీ ప్రపంచంలో ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు చేర వేయటంలో సమయ పాలన, మర్యాదతో నడుచుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా ఉన్నతాధికారులను సంప్రదించటం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. డిపో మేనేజర్ మహేష్ కుమార్, ఎంఎఫ్ వాసు, సెక్యూరిటీ విభాగ అధికారి కెవిస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## ఉరివేసుకొని ఇద్దరు మృతి

**ప్రజాపక్షం/పరిగి:** పగిరి నియోజకవర్గంలో ఇద్దరు వ్యక్తులు ఉరివేసుకొని మరణించారు. బీహార్‌కు చెందిన వ్యక్తులు కంకల్, పెద్దమ్మెంతాల్ మధ్యలో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నారు. పరిగి మండల పరిధిలోని హన్‌మన్ గుడి సమీపంలో కరెంటు పోల్‌కి ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నజీరాబాద్ తాండకు చెందిన భారతిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పరిగి పోలీసులు తెలిపారు. అనం తరం పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## కుషాయిగూడ డిపోలో అగ్ని ప్రమాదం



**ప్రజాపక్షం/మేడ్చల్‌ప్రతినిధి :** కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో మంగళవారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకొంది. ఒక ఆర్టీసీ బస్సు పూర్తిగా తగుల బడగా మరో బస్సు పాక్షికంగా దగ్ధమైంది. సిబ్బంది అప్రమత్తత వల్ల ప్రమాద తీవ్రత పెరగకుండా అదుపులోకి తేగలిగారు. డిపోలో సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా పార్కింగ్ చేసిన ఓ బస్సు నుండి మంటలు చెలరేగి పక్కనే ఉన్న మరో బస్సుకు అంటుకొన్నాయి.దీంతో సిబ్బంది ప్రాణ భయం తో పరుగులె త్తారు. సిబ్బంది మంటలార్పుతూనే అగ్నిమాపక దళాధికారులకు సమా చారం అందించటంతో ఫైర్‌ఇంజన్లు అక్కడికి చేరుకొని మంటలను అదుపు లోకి తెచ్చాయి. షార్ట్ సర్క్యూట్ వల్లనే అగ్ని ప్రమాదం సంభవించినట్లు భావి స్తున్నారు. టిజిఆర్టీసీ ప్రధాన కార్యాలయం నుండి ప్రత్యేక అధికారుల బృందం ప్రమాదానికి కారణాలపై నివేదిక సమర్పించనున్నారు.

## వీధిదీపాల సమస్య పరిష్కరించాలి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** హరిజన బస్తీలో వీధి దీపాల సమస్యను ఇకనైనా పరిష్క రించాలంటూ బస్తీ వాసులు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌ను కోరారు. బుధ వారం ఆయన బస్తీలో పర్య టించిన సందర్భంగా గత కొద్ది కాలంగా తమ ప్రాంతంలో వీధి దీపాలు వెలుగటం లేదని ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకొన్న పాపాన పోవటం లేదని, దీని వల్ల రాత్రి సమయాల్లో రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర వుతుండటమే కాక తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యుత్ విభాగ ఏఈ వెంకటేష్‌కు ఫోన్ ద్వారా ఈ విషయాన్ని తెలియ చేసిన కార్పొరేటర్ వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు.బస్తీ వాసులు డిఎన్ లీలావతి, సాయి, నందు, మురళి, గోపి తదితరులున్నారు.

## నారాయణ విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/అల్వాల్:** సికిం ద్రాబాద్ జోన్ మల్కాజిగిరి నారాయణ పాఠశాలలో జో నల్ లెవెల్ నిర్వహించిన అబాకస్ పోటీలో మల్కాజి గిరి విద్యార్థినీ విద్యార్థుల అత్యున్నత ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నారాయణ పాఠశాల డీజీఎం గోపాల్ రెడ్డి ఏజీఎం పురుషోత్తం రెడ్డి హాజరై మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులుగా ప్రపంచవ్యాప్తంగా ముందంజలో ఉండాలని విద్యార్థులు బాల్య దశ నుండి ప్రతి పోటీలలో ప్రతిభను చాటే విధంగా మెదస్సు వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిహెడ్ శర్వాణి, పాఠశాల ప్రిన్సిపల్ పద్మలత, వైస్ ప్రిన్సిపల్ కోఆర్డినే టర్స్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం కోసం వినతి



**ప్రజాపక్షం/అల్వాల్:** మచ్చ బొల్లారం డివిజన్ లోని ఉచి త మెగా వైద్య శిబిరం నిర్వ హించాలని మల్కాజిగిరి ఎ మ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని నార్ల సురేష్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు నార్ల సురేష్ కోరా రు. పేదలను దృష్టిలో పెట్టుకొని అరుంధతి ఆసు పత్రి ద్వారా చేయుచున్న ఉచిత సేవలు పేదవాళ్లందరికీ ఎంతో ఉపయోగప డుతున్నాయని అరుంధతి హాస్పిటల్ ఆధ్వర్యంలో వచ్చే ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం మచ్చ బొల్లారం మార్కెట్ గణేష్ టెంపుల్ సమీపమున నిర్వహించబడుచున్నది. అవకాశాన్ని ఉపయోగించుకోవాలని నర్ల సురేష్ తెలిపారు. స్థానిక నాయకులు శోభన్, శరణ్ గిరి, అరుణ్, రవి, దశరథ్, శ్రీరాములు, మనోజ్, ధనరాజ్, బాలేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డునిర్మాణంలో నాణ్యత పాటించాలి

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు మండల పరిధి సిరిగిపేట్ గ్రామానికి నూతనంగా వేస్తున్న బీటి రోడ్డు నిర్మాణం పనులనుఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి పరిశీలించారు. బుదవారం తాండూరు మండల పర్యాటన ఉన్న ఎంఎల్ఏ సిరిగిపేట్ గ్రామానికి వేస్తున్న బీటి రోడ్డు పనులను పరిశీలిం చారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతను పాటించాలని సంబంధిత కాంట్రాక్ట ర్‌ను ఆదేశించారు. ఎంఎల్ఏ డిసిసిబి వైస్ చైర్మన్ రవిందర్‌గౌడ్, తాం దూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వద్దే శ్రీనివాస్, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ నర్సిములు ఉన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు

**ప్రజాపక్షం / కొడంగల్:** కొడంగల్ నియోజకవర్గంలో ఎక్సైజ్ అధికారులు తాండాలలో దాడులు నిర్వహించి పలువురు గిరిజనులపై కేసులు నమోదు చేశారు. బుధవారం కొడంగల్ ఎక్సైజ్ సిఐ వెంకటేశం స్థానిక విలేకరులతో మాట్లాడుతు పై స్థాయి అధికారుల అదేశాల మేరకు బోంరాస్‌పేట మండ లంలోని పాలబాయి తాండ, మేడిచెట్టు తాండ, బోడబండతాండ, బాపల్లి తాండలలో స్థానిక పోలీసులు మరియు ఎక్సైజ్ పోలీసులు విస్తృతంగా తని ఖీలు చేపట్టారు. తాండాలలో 160 లీటర్ల బెల్లం పానకంను స్వాధీనం చేసు కుని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అక్రమంగా నాటుసారా తయారు చేస్తున్న నలుగురు గిరిజనులపై కేసులు నమోదు చేసినట్లు పేర్కోన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం/పూడుర్:** సోమన్‌గుర్తిలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాల యంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిగింది. స్థానిక నాయకులతో కలిసి డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యేరామోహన్‌రెడ్డి పాల్గోన్నారు.

## కొడంగల్‌లో శివాజీ జయంతి

**ప్రజాపక్షం/ కొడంగల్:** కొడంగల్ మండలంలో బుధవారం శివాజీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. కొడంగల్ పట్టణంలో హిందువా హిని, హిందుధర్మజాగారణ, సనాతన ధర్మ కమిటి సభ్యులతో పాటు పట్టణ ప్రజలు చత్రపతి శివాజీ చిత్రపటాలకు పూల మాలాలు వేసి సేవలను కొని యాడారు. మండల పరిధిలోని రుద్రారం, రావులపల్లి, పర్సాపూర్, హస్నా బాద్, ఊడిమేశ్వరం తదితర గ్రామాలలో నిర్వహించారు. ఊడిమేశ్వరంలో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎంఎల్ఏ పట్నం నరేందర్‌రెడ్డి పూలమాలలు వేశారు.

# పోతాయిపల్లిలో సిసిరోడ్డు వేసేదెన్నడో...?

నెలలు గడిచినా ప్రారంభం కాని పనులు
కంకరపై నడవలేక నరకయాతన పడుతున్న ప్రజలు
పత్తాలేని సదరు కాంట్రాక్టర్లు



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** తూంకుంట మున్సిపాలిటీ లోని పోతాయిపల్లిలో సిసిరోడ్డు పనులకు నిధులు మం జూరైనా పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా దుస్థితి దాపురించింది. దేవుడు వరమి చ్చినాపూజారి కరుణించలేని చందంగా మారింది. పోతా యిపల్లిలోని ప్రధాన రోడ్డు మార్గంలో అలాగే వార్డు కార్యాలయం నుంచి సిసి రోడ్డు వేయాలని మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి సుమారుగా రూ.41లక్షలు మం జూరయ్యాయి. ఈ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారం బించిన సదరు కాంట్రాక్టర్లు రోడ్డుపై కంకర పరిచి వది లేశారు. నెలలు గడుస్తున్నా రోడ్డు వేయకుండా సదరు కాంట్రాక్టర్లు తాత్సరం చేస్తున్నారు. గత రెండు నెల లుగా కంకర పరిచి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. మున్సిపల్‌లో పోతాయిపల్లి విలీన మైతే అభివృద్ధి దిశగా అడుగులు పడతాయని బావించిన ప్రజల ఆశలు అడి ఆశలయ్యాయి. వార్డులో సరైన రోడ్లు లేక వాహనాదారులు, పాదచారులు నరకయాతన పడుతున్నా సదరు అధికారులు, కాంట్రాక్టర్లు పట్టించు కోవడం లేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు.

### కంకరతో ప్రమాదాలు జరుగుతున్నాయి..
### బాల్‌రాజ్‌గౌడ్, పోతాయిపల్లి



గత రెండు నెలల నుంచి రోడ్డుపై కంకర పోసి వదిలేయడంతో రోజు ప్రమాదాలు జరుగుతు న్నాయి. వాహన రాక పోకలకు ఇబ్బందులు పడుతున్నాము. కంకర పోసి వదిలేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు ఇటువైపు వస్తలేరు. రోడ్డు పనులు చేయడం లేదు. ఇప్పటికైన అధికారులు వచ్చి రోడ్డు వేయించాలి.

### కంకర పరిచి వదిలేశారు..
### యాదమ్మ, పోతాయిపల్లి



మా ఇంటి ముందు కంకర పోసి వదిలేశారు. కంకరపై నడవలేకపోతున్నాము. సార్లు వస్తలేరు రోడ్డు వేస్తా మని చెప్పి మా వాకిలి తవ్వి వదిలేశారు. కంకర కుప్ప లపై నడవడానికి వస్తలేదు. చాల రోజుల నుంచి కంకర పోసి వదిలిపెట్టారు.

## మనోహర్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి



**ప్రజాపక్షం/పెద్దేముల్:** ఎంఎల్ఏ మనోహర్‌రెడ్డి సహకారంతో తాండూ రులోని గ్రామాల అభివృద్ధి చెందడం ఖాయమని కోట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల పరిధి రేగొండి గ్రామానికి మంజూరైన రూ. 5లక్షల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణం పనులను మండల, స్థానిక నాయకులతో కలసి వైస్ చైర్మన్ ప్రారంభించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఏ మనోహర్‌రెడ్డి సహకా రంతో గ్రామాలలో దశలవారిగా పనులు పూర్తి చేస్తామన్నారు. తాం దూరు మార్కెట్ కమిటి మాజీ డైరక్టర్ జితేందర్‌రెడ్డి, యున నాయకులు మహిపాల్‌రెడ్డి, తాండూరు క్రిస్టియన్ మైనారిటి ప్రసిడెంట్ కిరణ్, కోహిర్ రవి,పటేల్ విజయ్‌కుమార్, బొర్ర నర్సిములు, ఎండి మైపూస్, యాదప్ప, పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

## 'నేడు' యాడి బాపుగడ్‌లో సంత్ సేవాలాల్ మహోత్సవాలు




**ప్రజాపక్షం/తాండూరు:** పెద్దేముల్ మండల పరిధి కందనెల్లి సమీపం లోని జాగో బంజార సమాజ్ ఆవో యాడి బాపుగడ్ దేవస్థాన్ ఆద్వర్యాన ఈ నెల 20న శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 315వ అవ తార మహోత్సవ బంజారాల వేడుకలు నిర్వహిస్తున్నట్లు యాడి బాపుగడ్ దేవస్థాన్ ఆధ్యాత్మిక కేంద్రం,జాగో బంజార మాజ్ వ్యవస్థాపకులు రామవత్ సురేందర్‌నాయక్‌మహారాజ్, శాంతదేవి తెలిపారు. గురు వారం నిర్వహించే వేడుకలకు ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. పోస్ట ర్లను మదనాంతాపూర్, మన్‌సాన్‌పల్లి, నెల్లిగడ్డ తాండ, నందనెల్లి తాండ లలో బాపుగడ్ దేవస్థాన్ వ్యవస్థాపకులు రామవత్ సురందర్ నాయక్ మహారాజ్, రామవత్ శాంతదేవి విడుదల చేశారు. గురువారం ఉదయం 1130గంటలకు భోగిపూజ, మధ్యాహ్నం 12.30గంటల నుండి 2. 30గంటల వరకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. బంజార యువతి, యువకులు, రైతులు, మహిళలు ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. భగవాన్ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అను గ్రహం పొందాలని కోరారు.ముఖ్యఅథితిగా ఫోహారదేవి పీఠాధిపతి బంజార ధర్మ గురువు బాబుసింగ్ మహారాజ్, ప్రత్యేక అథితులుగా మాజ ఎంఎల్ఏ పైలెట్ రోహిత్‌రెడ్డి, గౌరవ అథితులుగా భూకైలాస్ వ్యవ స్థాపకులు వాసుపవర్ నాయక్, తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్, బంజార నాయకులు వి థౌర్యానాయక్, స్థానిక మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపిపి తదితరులు పాల్గోంటారు.

## అన్ని రంగాల్లోనూ రాణించాలి

**ప్రజాపక్షం/వికారాబాద్‌ప్రతినిధి:** వికారాబాద్ నియోజకవర్గంలో మహి ళ శిశుసంక్షేమ శాఖలోని సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడవో పది సంవత్సరాల వేడుకలో భాగంగా కెజిబివివిద్యార్థులక కబడ్డీ ,ఖోఖో పోటీలు నిర్వహించారు.ట్రైనింగ్ కలెక్టర్ మహిళ శిశుసం క్షేమ ఇంచార్జీ ఉమాహరతిపోటిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మాయిలు అన్ని రంగాల్లో అబ్బాయిలను మించి రాణించాలని ,సమాజంలో ప్రతి తల్లిదండ్రులు ,అమ్మాయిలను అబ్బా యిలతో సమానంగా చూడాలని అన్నారు. విద్యార్థులు తమహక్కులను తెలుసుకొని తమ హక్కులను పొందుకొని జీవించాలని అన్నారు. మొదట మండల లేవల్లో ఆడించి గెలుపోందిన వారిని నియోజకవర్గం లో అడిం చడంజరుగుతుందన్నారు.మొదటి స్థానంలోధారూర్ కేజీబీవీ విద్యార్థులు గెలుపొందారు.ఉపాధ్యాయులు ,విద్యార్థులు,మహిళలు పాల్గోన్నారు.




## ఆర్థికంగా ఎదగాలి



**ప్రజాపక్షం/ వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన ఎస్‌సి 105మహిళలకు ఎస్‌సి కార్పోరేషన్ సహకారంతో కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టు మిషన్లు,సర్టిఫికేట్లను అం దజేశారు. స్పీకర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసు కున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కుట్టు మిషన్లు ఇంటి దగ్గరనే ఉపాధి దొరుకు తుంది. మీ కుటుంబ మంచిగా ఉండలని రాష్ట ప్ర భుత్వం ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా మీకు ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యమంత్రి మహిళలకు ప్రాధా న్యత ఇస్తున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయణం , 500రూపాయలకే గ్యాస్ సిలిండర్ ,200యునిట్ల లోపు ఇళ్లకు బిల్లులు లేవు అన్నారు. అదనపు కలె క్టర్ సుదీర్ , మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల , పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి , కిషన్‌నాయక్ , పాల్గోన్నారు.

**ధారూర్/**ధారూర్ మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహన్ని ఆవిష్కరించారు. అనంతరం వికారాబాద్ పట్టణం లోని శోభాయాత్రలో పాల్గోన్నారు. మాట్లాడుతూ కష్టాలు ఎదురైనా మొక్కవోని దైర్యంతో పోరడి విజయాలు సాధించిన వీరుడు చత్రపలిశివాజీ మహారాజ్ అన్నారు నేటి యువత కు స్పూర్తి ,యువత అటాంటి గట్టి సంకల్పం కలిగి ఉండాల అని తెలిపారు. చత్రపజీ విజాజీ ఒక కులానికో మతానికో ,రాజకియ పార్టీకో చెందిన వ్యక్తి కాదు అందరివాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతురెడ్డి , రాములు , భాస్కర్‌రెడ్డి ,రాజేం దర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి , సత్యం కిషన్ నాయక్, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## మదినిండా.. మనోహరుడే

**ప్రజాపక్షం / కొడంగల్ :** ఈ నెల 26వ తేదిన మహాశివరాత్రి రానున్నది. ఈ నేపథ్యంలోనే కొడంగల్‌లో 51 రోజుల పాటు భక్తిపారవశ్యంతో మదినిండా శివనామస్మరణ చేస్తు మాలధరించిన శివస్వాములు బుధవారం గాడిబాయి శివాల యంలో స్వామి గడ్డం శేఖరయ్య నేతృత్వంలో స్వాములు ఇరుముడిలు కట్టుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాదాపు 50 మంది స్వాములు బయలుదేరి వెళ్లారు. అదేవిధంగా వందల మంది భక్తులు శివరాత్రిని పురస్కరించు కుని కొడంగల్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాదయాత్రగా బయలుదేరి వెళ్తున్నారు. మహాశివరాత్రి నాడు శ్రీశైలంలో మల్లన్న స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణం అవుతామని భక్తులు అంటు న్నారు. శివస్వాములు శ్రీశైలంకు వెళ్తున్న క్రమంలో అక్కడి ఆలయ అధికారులు పలు నిబం ధనలు పెట్టడంతో భక్తులు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. ఎప్పటిలాగానే స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఛత్రపతి శివాజీ ఆశయాల కోసం పోరాడుదాం










**ప్రజాపక్షం/కాప్రా :** మత సామరస్యాన్ని నెలకొల్పిన ఛత్రపతి శివాజి ఆశయాలు, లక్ష్యాల సాధన దిశగా పోరాడుదామని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్ పిలుపిచ్చారు. శివాజి 395వ జయంతి సందర్భంగా ఈసిఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో ఆయన చిత్రపటానికి నివాళుల ర్పించారు. వారు మాట్లాడుతూ శివాజిని ముస్లిం వ్యతిరే కిగా చరిత్రను వక్రీకరించారని, నిజానికి ఆయన సైన్యం లో అన్ని మతాలు, కులాల వారికి సమానమైన ప్రాధా న్యమిచ్చారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఏఐవైఎఫ్ ప్రతినిధులు సతీష్‌కుమార్, గిరిబాబు, రాజు, సాయి, విజయ్,బాబు, అక్షయ్,సుదర్శన్,సిపిఐ ఉప్పల్ మండల కార్యవర్గ సభ్యులు నారా నర్సింహ తదితరులు పాల్గొ న్నారు. మీర్పేట్ హెచిబి కాలనీ డివిజన్ ఫేజ్1 చౌరాస్తా, అన్నపూర్ణ కాలనీలలో ఛత్రపతి శివాజి యూత్ ఆధ్వ ర్యంలో శివాజికి ఘనంగా నివాళులర్పించిన కార్యక్ర మంలో కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**మల్కాజిగిరి :** పోరాట పటిమతో శత్రువులను తరిమి కొట్టి శక్తివంతమైన సామ్రాజ్యాన్ని నిర్మించిన ఛత్రపతి శివాజి ఆదర్శనీయుడని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అన్నారు. శివాజి జయంతి సందర్భంగా వినాయక్‌నగర్ డివిజన్ కాకతీయనగర్ యువత ఆధ్వ ర్యంలో జరిగిన మోటార్ సైకిల్ ర్యాలీని బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైందవ స్వరాజ్యం నా జన్మ హక్కు అని నినదించిన మార్గదర్శి అని కొనియాడారు.

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ఉమ్మడి శామీర్‌పేట మండ లంలో చత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ కాలనీలో చత్రపతి శివాజి విగ్రహానికి నివా ళ్లర్పించారు.అలాగేకేశవరంలో చత్రపతి శివాజి జయం తి జరుపుకున్నారు. తూంకుంట మున్సిపల్‌లోని దేవర యాంజాల్‌లోని శివాజి విగ్రహానికి భారీ పూలమాలలు వేసి చత్రపతి అమర్‌హై అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మాజి సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజి ఉపస ర్పంచ్ బుద్ధి శ్రీనివాస్, మాజి వార్డు సభ్యుడు సాయి బాబు, జిల్లా ఆర్‌టిఎ మెంబర్ జైపాల్‌రెడ్డి, నాయకులు మామిండ్ల శ్రీనివాస్, నరేందర్‌గౌడ్, నందాల శ్రీనివాస్, సుధాకర్‌నాయక్, నాగరాజుగుప్త, చంద్రశేఖర్, బంటి, తదితరులు పాల్గొన్నారు.



**ఘట్‌కేసర్:** ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబే ద్కర్ చౌరస్తాలో మేడ్చల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్ మహానీయుడి చిత్ర పటానికి నివాళ్లు అర్పించారు. శివాజీ నాయక్ మాట్లాడుతూ ఛత్ర పతి శివాజీ మహారాజ్ నిజమైన స్వరాజ్యం కోసం నిలి చారని ప్రజల సంక్షేమం హక్కుల కోసం అతని దృక్పథం శౌర్యంఅంకిత భావం తరతరాలకు స్పూర్తినిస్తూనే ఉన్నా యన్నారు. కార్తీక్ నాయక్, మూడవది రితేష్ నాయక్, నావత్ తరుణ్ నాయక్, తేజావత్ కమల్ నాయక్,బాణా వత్ ప్రసాద్ నాయక్, వినోద్ నాయక్, మూడవది రితేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**దుండిగల్:** హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం ఉషోదయ టవర్స్ లోని కుత్బు ల్లాపూర్ బిజెపి కార్యాలయంలో శివాజీ విగ్రహానికి పూల మాలవేసి ఆయన ఆశలను సాధించడానికి కృషి చేస్తా మని నినాదించడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు కేశవ్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి బలరాం, యువ మోర్చ నాయకులు సందీప్, శ్యామ్, కిరణ్ రెడ్డి, మనీష్ తదితరులు పాల్గొన్నారు.



**దుండిగల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లా డుతూ, ఛత్రపతి మహారాజ్ వీరత్వానికి ధైర్యసాహ సాలు మన అందరికీ ఆదర్శం మని ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు యువతరంలో యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, శివకుమార్ గౌడ్, గుమస్త మధుసూదన్, అశోక్, రషీద్ బేగ్, పులి రాజు, రాజు యాదవ్, గణేష్, మురళి క్రిష్ణ, లాల్ మహమ్మద్ భాస్కర్, కృష్ణ యాదవ్, నరేష్ గౌడ్, సుజిత్ రెడ్డి, అఖిల్, సంతోష్ యాదవ్, నరేందర్, ఈగ ఆంజనేయులు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు:** మల్కాపూర్‌లో గ్రామ శివాజీ యువజన సం ఘం , యువకుల ఆద్వర్యాన ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని తాండూరు ఎంఎల్ఏ బుయ్యని మనోహర్‌రెడ్డి ఆవిష్కరించారు. డిసిసిబి వైస్ చైర్మన్ రవిందర్‌గౌడ్, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి, మాజీ సంర్పచ్‌లు పండరీ లక్ష్మి , రవిసిందే, రెడ్డి గ్రామ పెద్దలు పాల్గోన్నారు.

**తాండూరు:** మరాఠి వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ 395జయంతి వేడుకలను తాండూరులో శోభయామా నంగా నిర్వహించారు. హిందూ ఉత్సవ సమితి,విశ్వ హిందూ పరిషత్, భజరంగదళ్, హిందూ సంఘాల ఆద్వర్యాన చత్రపతి శివాజీ జయంతి శోభయాత్ర వేడుకలుజరుపుకున్నారు.తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి, తాండూరు మున్సిపల్ మాజీ



చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, డిసిసిబి వైస్‌చైర్మన్ రవిందర్ గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, మాజీ కౌన్సిలర్‌లు ప్రభాకర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, రవిరాజు, బాలప్ప, అంతారం లలిత, లింగదలి రవికుమార్, హిందూ ఉత్సవ సమితి సభ్యలు పట్లోళ నర్సిములు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీగౌడ్, మహిళ నాయకురాలు మాదవి పాల్గోన్నారు.

**వికారాబాద్:** వికారాబాద్ నియోజకవర్గంలోని వికారా బాద్, మర్పల్లి ,మోమిన్‌పేట్, ధారుర్,పరిధిలోని గ్రామా ల్లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. పరిగి నియోజకవర్గంలోని పరిగి, దోమ, పూడుర్, కుల్కచార్ల, చౌడపూర్‌లో చత్రపతి శివాజీ వెడుకలను నిర్వహించారు.



